తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

పేజీలు : 08 | బుధవారం 20 ఆగస్ట్ 2025

Follow :




# ప్రజల వద్దకు ఎమ్మెల్యే

## జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్

**దేవరకొండ (జనంసాక్షి) :** దేవరకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. గుడ్ మార్నింగ్ అంటూ జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ పేరుతో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటు, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు నేరుగా వివరిస్తున్నారు.





మండల కేంద్రంలోని కొండ భీమనపల్లిలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని, నియోజక వర్గం మొత్తం పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు.





# ప్రైవేట్ ఆస్పత్రుల్లోని మెడికల్ షాపుల్లో తనిఖీ

**తుంగతుర్తి ఆగస్టు 19 (జనం సాక్షి) :** గత మూడు రోజుల క్రితం మండల కేంద్రంలోని సాయి బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ వికటించి మృతి చెందింది దీంతో మంగళవారం జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ స్థానిక పోలీసులతో కలిసి ప్రైవేట్ హాస్పిటల్ లోనీ మెడికల్ షాపును తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆపరేషన్ల కోసం వాడుతున్న యాంటిబయాటిక్ మందులతో పాటు ఇతర మందుల ను స్వాధీనం చేసుకున్నారు కేసులో దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఆర్ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాసును అదుపులో తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహారావు తెలిపారు ఆయన వెంట ఎస్సై క్రాంతి కుమార్ పాల్గొన్నారు


**లారీ ఢీకొని ఇద్దరు మృతి**

మరో నలుగురికి తీవ్ర గాయాలు

**తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డిమాండ్

వార్తలు మెయిన్ పేజీలో


# రెండో విడతలోనైనా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## మాజీ సర్పంచ్ మండలి దీప రాములు

**గుర్రంపోడు: ఆగస్టు 19 (జనంసాక్షి) :** ముల్కలపల్లి గ్రామంలో రెండో విడతలోనైనా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ మండలి దీప రాములు అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన మా ప్రభుత్వం అని చెప్పుకుంటూ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు రెండో విడతలో వచ్చే ఇండ్లను తన సొంతానికి పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడని,ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు.మండల ఎంపిడివో,గ్రామ కార్యదర్శి అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.



# చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో

## ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి సుజావుద్దీన్

**భువనగిరి, ఆగష్టు 19 (జనంసాక్షి) :** ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లో ని స్థానిక గెస్ట్ హౌస్ నందు కమిటీ జిల్లా అధ్యక్షుడు సుజాఉద్దీన్ అధ్యక్షతన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుజావుద్దీన్ మాట్లాడుతూ మనం చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటో చెబుతుందని ఫోటో అనేది జీవిత సత్యాలను కళ్ళకు కడుతుందని, ఒక్క ఫోటో అందరిలో చలనం తెస్తుందని అన్నారు. కరిగేకాలంలో చెదరని మధురస్మృతులకు ప్రతిబింబాలు ఫొటోలని, ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బంధించి,జీవతకాలం వాటిని పదిలంగా దాచుకుని, అలనాటి జ్ఞాపకాల్ని మళ్ళీ మళ్ళీ తనివితీరా వీక్షించు కునే అవకాశాన్ని తీపిగుర్తులను ఇచ్చేది ఫోటో గ్రఫీ అని అన్నారు.ఈ సందర్భంగా యాదాద్రి



భువనగిరి జిల్లాలో ఫోటోగ్రాఫర్లుగా కొనసాగు తున్న, కృపా నగరం ఫణిందర్,యామల అప్పల్ రెడ్డి, వల్లంశెట్టి సతీష్,ఎండి.అఫ్జల్, జోగు సతీష్,లను శాలువా మెమెంటుతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీస్ జర్నలిస్ట్ ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శేక్.హమీద్ పాషా,గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, ఉపాధ్యక్షుడు మత్యాస్, కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి షానూర్ బాబా, సహాయ కార్యదర్శి రషీద్, సభ్యులు ఫసిఉద్దీన్, కల్బ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం షాపులు ఆకస్మిక తనిఖీ

**ఆత్మకూర్ (ఎస్ )జనం సాక్షి :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంపై ఆత్మకూరు మండలంలోని ఎరువుల దుకాణం షాపులను ఆత్మకూరు మండలం టాస్క్‌ఫోర్స్ టీం, తహసిల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో హాసిం, ఎస్సై శ్రీకాంత్, వ్యవసాయ అధికారి దివ్య సంయుక్తంగా వెళ్లి 2 ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎరువుల షాప్ యజమానులకు అధిక ధరలకు అమ్మకుండా యూరియాను ఎట్టి పరిస్థితిలో కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకాలు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పిఏసిఎస్ సీఈవో లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### కోర్టు ఆవరణలో త్రాగునీరు

# వసతి కల్పించడం హర్షించదగ్గ విషయం

- మహమ్మద్ గౌస్ పాషా
- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి



**తుంగతుర్తి ఆగస్టు 19 (జనంసాక్షి) :** కోర్టు ఆవరణలో కక్షిదారులకు న్యాయవాదులకు 80 లీటర్ల స్టోరేజ్ కలిగిన త్రాగునీరు వసతిగల వాటర్ కూలర్ ను బారు అసోసియేషన్ అధ్యక్షుడు అనపర్తి జ్ఞాన సుందర్ కోర్టుకు అందించడం పట్ల జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన సొంత ఖర్చులతో జ్ఞాన సుందర్ అందించిన వాటర్ కూలర్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతినిత్యం కోర్టుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే న్యాయవాదులకు కక్షిదారులకు వాటర్ కూలర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో ఇక్కడ త్రాగునీరు లేక చాలామంది ఇబ్బందులు పడ్డారని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞాన సుందర్ మాట్లాడుతూ 80 లీటర్ల స్టోరేజ్ కలిగిన వాటర్ కూలర్ ను 25000 ఖర్చు చేసి మంచినీటి వసతి కల్పించానని తెలిపారు ఇప్పటికే బార్ అసోసియేషన్ కొరకు తాను న్యాయవాదుల సౌకర్యం కోసం టేబుల్స్ కుర్చీలను టీవీని బహుకరించినట్లు తెలిపారు . అంతేకాక న్యాయవాదుల కోసం న్యాయ శాస్త్ర పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ పర్వీన్ వజీర్, సెక్రెటరీ రవికుమార్, కోశాధికారి సతీష్ సీనియర్ న్యాయవాది కుమారస్వామి, వజీర్ పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 19 (జనంసాక్షి):** మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రం లో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ జెండాను ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లు రచ్చ గణేష్, దోర్నాల కరుణాకర్, చెరుపల్లి లక్ష్మణ్ లను ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్ధులకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, ప్రధాన కార్యదర్శి మక్తల కృష్ణ, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం, కోశాధికారి రవ్వ నవీన్, సభ్యులు గోదాసు శేఖర్, దోర్నాల సదానందం,కర్నాటి గణేష్, ఉమాకాంత్, వంగూరి నరేష్, మల్లేష్, రామకృష్ణ, బాల్ లింగం, తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో

# రైతులు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వల్లపు రెడ్డి డిమాండ్



**గుడిపల్లి, ఆగష్టు 19(జనంసాక్షి) :** భూభారతి చట్టం రెవిన్యూ సదస్సులలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడిపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం రెవిన్యూ సదస్సులో రైతులు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రైతులు రోజు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో రైతులు గొడవలు పెట్టుకుని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు. గుడిపల్లి మండలంలో సర్వేయర్ కూడా లేదని,జిల్లా పరిపాలన యంత్రాంగం తక్షణమే నూతన సర్వేయర్ ను నియమకం చేసి సర్వేయర్ మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇద్దరు కలిసి జాయింట్ సర్వే చేసి రైతుల సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని , జిల్లా పరిపాలన యంత్రాంగాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం గుడిపల్లి మండల తహసిల్దార్ మధుహాసిని కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునగాల అంజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,మండల నాయకులు మాద సుధాకర్ గౌడ్,రాయనబోయిన శ్రీను,పేర్ల రవి,సైదులు, నాగరాజు, సత్యనారాయణ, జనార్దన్,అనిల్,ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# 42వ డివిజన్లో స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఆధ్వర్యంలో వైరా రోడ్ లోని 42 వ డివిజన్ డ్రైనేజీ లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన సిల్టు, చెత్తాచెదారం తొలగించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన

### దుండగులను శిక్షించాలి



- తాటికొండ సీతయ్య
- జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు

**తుంగతుర్తి ఆగష్టు 19 (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో భారత స్వాతంత్రం కోసం కృషిచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడు తూగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈగ నాగన్న . ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు బండారు దయాకర్. తల్లాడ కేదారి. ఓరుగంటి శ్రీనివాస్. ఓరుగంటి అశోక్. గుండా శ్రీనివాస్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, ఓరుగంటి సుభాష్,తోట సత్యనారాయణ. తల్లాడ బిక్షం. తల్లాడ శ్రీహరి. తల్లాడ శ్రీనివాస్. తాళ్లపల్లి సోమన్న గోపారపు సత్యనారాయణ.. ఇరు కుల్ల రాజు. తల్లాడ నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గుండగాని రాములు గౌడ్ పాల్గొని సంఘీ భావం తెలియ చేశారు.

## దొంగే.. దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు..!

- ధరణి పోర్టల్ వలనే రైతులకు ఈ సమస్యలు
- ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వం



**గుడిపల్లి,ఆగష్టు 19 (జనంసాక్షి):** గుడిపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ధర్నా చూస్తుంటే దొంగే.. దొంగ అన్న ట్లుగా ఉంది అని ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ధరణి పోర్టల్ వల్లనే నేడు రైతులకు ఈ సమస్యలు వచ్చాయని ఆయన అన్నారు. నిజమైన రైతు పక్షపాతి అయిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆదేశాల మేరకు రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖండించిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, జానపాటి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కార్తీక్ మృతికి సంతాపం



**ఖమ్మం, (జనంసాక్షి):** గోపాలపురం 8వ డివిజన్ కాల్వకట్ట నందు ఇటీవల జరిగిన గొడవలో కార్తీక్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాకేష్ అనే వ్యక్తి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి చేరుకొని కార్తీక్ గుర్తు దేహం పై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కార్తీక్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గొడవకు కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కార్తీక్ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, బీఆర్ఎస్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ బాబు, ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్, బీసీ విభాగం నాయకులు వీరేందర్, మనోజ్, రాము ఉన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరాలు విజయవంతం

- **ఆసుపత్రికి మొదటి బ్యాచ్ పేషెంట్లను పంపించిన ఐటిడిఎ పి ఒ రాహుల్**



**భద్రాచలం ఆగష్టు 19 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి వార్ల అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ బృందం నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములు విజయవంతమయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం 41 మ ందికి కంటి ఆపరేషన్లు నిర్వహించేందుకు సికింద్రాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం నేడు ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ పిఒబి. రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం గిరిజన ప్రాంతంలో కంటి చూపు తక్కువతో చాలా మంది బాధపడుతున్న వారికి స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. ఈ శిబిరములు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించారు. ఈ శిబిరంలో డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ డా. ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ సహాయ సహకారాలతో ఈ శిబిరం నిర్వహించగలిగామని, వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 600 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కాగా, ప్రతి బ్యాచ్లో 41 మంది చొప్పున 15 బ్యాచ్లుగా కంటి ఆపరేషన్ల కొరకు హైదరాబాద్లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మారుతి నర్సింగ్ కాలేజి విద్యార్థినులు, సిబ్బంది 190 మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్వే జరిపారని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో విజయవంతమైందని డా. ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, డిప్యూటి డిఎం హెచ్వో డా. చైతన్య, డా. భాను ప్రసాద్, జి.రాజారెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ హరిచంద్ర నాయక్, లయన్ కమలా రాజశేఖర్, లయన్ పల్లంటి దేశప్ప, లయన్స్ సిద్దారెడ్డి, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



**మధిర, ఆగస్టు 19 (జనంసాక్షి):** ఆశాల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 25న నిర్వహించనున్న ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేల ప్రోలు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మధిర పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని 25వ తేదీన కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు మధిర ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్ ఈసీఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆశావర్కర్ల సమస్యల పరిష్కరించడం కోసం ఈ నెల 25 తేదీన కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి అందరూ హాజరవాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఆ శాలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచేందుకు టిఎల్ఎం

- **మండల స్థాయి ఎఫ్ఎల్ఎం,టిఎల్ఎం మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**దేవరకొండ, ఆగస్టు 19 (జనంసాక్షి):** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు ఆసక్తిని రేకెత్తిస్తూ, వినూత్నంగా బోధించడానికి ఉపాధ్యాయులందరూ టిఎల్ఎం వాడాలని పిఎల్ఎం వాడకం వలన బోధన అర్థవంతంగా విద్యార్థి కేంద్రీకృతంగా ఉంటుందని దేవరకొండ మండల విద్యాధికారి మాతృనాయక్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్న త పాఠశాలలో మంగళవారం మండల ఎఫ్ఎల్ఎం, టిఎల్ఎం మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభాస్యన సామగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుంది అన్నారు.ఉపాధ్యాయులు మేళాను నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయురాలు బేరిరెబక, చేరిపల్లి శ్రీనివాసులు,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంవీ పాలెంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

- **కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల**



**ఖమ్మం రూరల్, ఆగష్టు 19 (జనంసాక్షి):** మండలంలోని ఎం. వెంకటాయపాలెంలోని సర్వే నెంబర్ 396లో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థలంను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...సర్వే నంబర్ 396లో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని,అందులో కొంత భాగంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారని,కొంత భాగం పాత స్మశాన వాటిక ఉన్నదని,అ స్మశాన వాటిక గల భూమిలో నుంచి ఖమ్మం-కురవి నేషనల్ హైవే రహదారి వెళ్ళటం వలన స్మశాన వాటిక రహదారిలోకి వెళ్లిందని,ఆ స్మశాన వాటిక పక్కనే ఉన్న మిగతా స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించాలని డిమాండ్ చేశారు.దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో ఎవరైనా చనిపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత వాడకు రెండు ఎకరాల భూమిని స్మశాన వాటిక స్థలంకు కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అధికారులు జీవో ను ఫాలో కావడం లేదన్నారు. ఖమ్మం రూరల్ తహశీల్దార్,ఆర్డీవో,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దళితులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు.స్మశాన వాటిక స్థలం కేటాయించకపోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏపూరి వరకుమార్,వడ్లమూడి ముత్తయ్య,గుర్రం వెంకన్న, మహేష్, నంద్ర సంగయ్య,వడ్లమూడి వెంకన్న,పాపిట్ల సుధాకర్, గుర్రం నాగేశ్వరరావు,గుర్రం నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే



**దేవరకొండ, ఆగష్టు 19 (జనంసాక్షి):** దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామంలో 50 .00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.గ్రామాల్లో ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం ,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మాజీ జడ్పీటీ సీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీకో ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

# కంబాల శివలీలకు గిడుగు రామ్మూర్తి అవార్డు ప్రధానం

**కనగల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** తెలుగు కళా రత్నాలు, సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గ్రామీణ వైద్యురాలు కంబాల శివ లీల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు శివలీలకు మంగళవారం విజయవాడ నగరంలోని ఆకాష్ స్టూడియోలు గిడుగు రామ్మూర్తి అవార్డుతో పాటు శాల్వాతో సన్మానించి ప్రశాంత పత్రాన్ని సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఇదిలా ఉంటే సంపాదించిన సంపాదనలో సహృదయంతో కొంత ఖర్చు చేసి అభాగ్యులకు, అనాధలకు, భోజన సదుపాయం, వస్త్రాలను అందజేస్తున్నందుకుగాను విశ్వ జనని పౌండేషన్ చైర్మన్ బ్రహ్మానందం గుర్తించి ఆమెను విశ్వజనని సేవా జ్యోతి అవార్డుకు ఎంపిక చేసి హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో బుధవారం ప్రధానం చేయనున్నట్లు సేవాసమితి సమన్వయ కర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రత్నాలు, సాంస్కృతిక సంస్థ ప్రతినిధులు డాక్టర్ యువిరత్నం, డాక్టర్ ఉషారాణి, విశ్వమిత్ర ప్రసాద్, విజయ, సంకల్పం ప్రసాద్, పాల్గొన్నారు.



# సబ్సిడీ యూరియా పరిశ్రమల్లో నిల్వ చేస్తే కఠిన చర్యలు



**ఆగస్టు 19 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ యూరియాను పరిశ్రమల్లో నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగ రాజు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధి లోని పురుగుల మందు, ఎరువుల తయారీ పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్ర మలలో సబ్సిడీ యూరియా నిల్వ చేస్తే లైసెన్సు రద్దు చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్, పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఆశాలకు జూలై నెల వేతనాలు వెంటనే చెల్లించాలి
- ఫిక్స్ వేతనం 18000... ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య



**మర్రిగూడ, ఆగస్టు 19(జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియుఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మర్రిగూడ పిహెచ్సి ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ ఆశాలకు జూలై నెల వేతనాలు వెంటనే చెల్లించాలని ఫిక్స్ వేతనం 18000 ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు నేటికీ జులై నెల వేతనాలు ఇప్పటివరకు రాలేదు అని వేతనాలు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు అనే ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో అధికారులు ఆశ వర్కర్ల వేతనాలు ప్రతినెల 30వ తేదీ లోపు చెల్లించేవారు కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు గతంలో చెల్లించినట్లు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆశ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చల్లో ఇచ్చిన అన్ని నిర్దిష్టమైన హామీలను అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 50 లక్షల ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు టార్గెట్ రద్దు చేస్తామని ప్రమోషన్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. అయినా ఇప్పటివరకు ఆశాల సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలి అని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులు డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్వహిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని వివిధ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగాచారి.సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ జంపాల వసంత ఏర్పుల పద్మ పందుల పద్మ భీమనపల్లి అరుణ మెండు విజయమ్మ వారాల శోభ అందుగుల యాదమ్మ దామర యాదమ్మ.. కె సునీత మంజుల దుర్గమ్మ సబిత ఏర్కొండ రాఘవేంద్ర జాజాల అనిత.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవం



**తుంగతుర్తి ఆగస్టు 19 (జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంగళవారం లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఫోటోగ్రాఫర్లు ఈ ప్రక్రియ "డాక్యురో టైప్" ఆవిష్కరణ జ్ఞాపకార్థం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు ఆయన దీనిని 1837 లో అభివృద్ధి చేయగా ఫ్రెంచ్ ప్రభుత్వం ఆగస్టు 19, 1839న ప్రపంచానికి బహుమతిగా ప్రకటించింది. ఈ ముఖ్యమైన మైలురాయిని గౌరవించడానికి ఆగస్టు 19వ తేదీని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం గా ఎంపిక చేశారు ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆలోచనను 1988లో భారతదేశానికి చెందిన ఫోటోగ్రాఫిక్ టీచర్ ఓ.పి శర్మ ప్రతిపాదించాడు ఆయన ఆలోచనను అనుసరించి ఆయన కృషి ఫలితముగా 1991లో మొదటిసారిగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫి దినోత్సవాన్ని నిర్వహించారు అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఫోటోగ్రాపి దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తిరుమలగిరి మండలం పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు కొండం కరుణాకర్



**ఖమ్మం రూరల్, ఆగస్టు 19 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర నాయకుడు కొండం కరుణాకర్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని మండలంలోని గోళ్ళపాడు, తెల్దారు పల్లి గ్రామాల్లో కేజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో కరుణాకర్ మాట్లాడుతూ... .పాపన్న గౌడ్ జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. మతోన్మాదాన్ని వ్యతిరేకించి లౌకిక రాజ్యం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి పాపన్న అన్నారు.దేశంలోని ప్రజలందరూ కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలన్నదే పాపన్న గౌడ్ ఆశయం అన్నారు.అట్టడుగు వర్గాలు రాజ్యాధికారం చేపట్టిన రోజే పాపన్నకు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో మొక్క శేఖర్, తాళ్లపల్లి ఉపేందర్, బోనేపల్లి సంగయ్య, సత్యం, కొండయ్య, శంకర్, రాములు, యరుకల కృష్ణయ్య,బోడపట్ల నరేష్ ,శ్రీను, మల్లారపు లక్ష్మణ్,అయితగాని సైదులు, జలగం వెంకట్రావు,వంగూరి భాను,బోడపట్ల మురళి,స్వామి,వెంకన్న, పాల్గొన్నారు.

## రెగ్యులర్ డిగ్రీకి సమానంగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ

- ప్రొఫెసర్ ధర్మానాయక్



**రామన్నపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి రెగ్యులర్ డిగ్రీతో సమానంగా విలువ ఉన్నదని జేడీ ప్రొఫెసర్ ధర్మానాయక్ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రస్తుత విసి అయినటువంటి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వివిధ వినూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టి యూనివర్సిటీని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఏ యూనివర్సిటీలో లేనటువంటి కోర్సులు మన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్నాయని, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడినటువంటి వర్గాల వాళ్ళు, చదువును మధ్యలో ఆపేసినటువంటి వాళ్ళు, బయట ఏదైనా ప్రైవేట్ కంపెనీలలో గాని, ఎక్కడైనా పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్నటువంటి వాళ్ళు వీటిని ఉపయోగించుకొని డిగ్రీని పూర్తిచేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ ..త్వరలో ప్రభుత్వం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రవేశపెట్టేటువంటి అవకాశం ఉన్నదని, ఒకేసారి డ్యూయల్ డిగ్రీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది కాబట్టి, ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్నటువంటి వాళ్ళు అంటే బీటెక్, ఎంబిబిఎస్, పాలిటెక్నిక్ చేసినటువంటి వాళ్ళు ఈ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు.రామన్నపేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి చిన్న బాబు మాట్లాడుతూ..అనేక కారణాలవల్ల ఉన్నత విద్యను మధ్యలో ఆపేసినటువంటి వాళ్లకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనేటువంటిది ఉన్నత విద్యను పూర్తి చేయడానికి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశం పొందే ఆదివాసి గిరిజనులకు గాను ఎలాంటి ఫీజులు లేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, అధ్యయన కేంద్ర కౌన్సిలర్లు బి అమర్, టి ప్రశాంత్, జె.నరేష్ ఎ.ఆంజనేయులు, తాటిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచం ఫోటోగ్రఫీ దినోత్సవం

- జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**భువనగిరి, ఆగస్టు 19(జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ హనుమంత రావు కలెక్టరేట్ మీని మీటింగ్ హాల్లో కేక్ కట్ చేసి, ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా భావోద్వేగాలను, అనుభూతులను, జీవితంలోని అద్భుత క్షణాలను సజీవంగా నిలిపే సాధనమని తెలిపారు. ప్రతి ఫోటో వెనుక ఒక కష్టపడే ఫోటోగ్రాఫర్ శ్రమ, ప్రతిభ దాగి ఉంటుందని, సమాజాన్ని స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అపారమైనదని అన్నారు. అనంతరంఫోటో గ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కరరావు,డిపిఆర్ఓ అరుంధతి తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ,ఉపాధ్యక్షులు కృపానగరం ఫణిందర్, గుజ్జ నరేష్, ప్రచార కార్యదర్శి కర్రె గణేష్, దేశ్ పాండే నరసింహ, కృపానగరం అభిషేక్ సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మతులు చేపట్టాలని న్యూడెమోక్రసీ రాస్తారోకో



**ఆత్మకూరు (ఎస్) ఆగస్టు 19 (జనంసాక్షి):** మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ గుడి సమీపంలో కల్వర్టు తో పాటు రోడ్డు అకాల వర్షాలు, వరదల వలన ద్వంసమైందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, కలవర్టు, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంగళవారం సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించి , ఆ రహదారి పై వెళ్తున్న ఆర్ బి,డి ఈకి సమస్యను వివరించారు.తక్షణమే పరిష్కరించాలని కోరారు .ఈ సందర్భంగా ఐఎఫ్టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంకా రోడ్లు, బ్రిడ్జిలు, కలవర్టు లు నిర్మాణం చేపట్టడంలో వైఫల్యం చెందిందని అన్నారు. అకాల వర్షాలు, వరదల వలన రహదారులపై రోడ్లు ధ్వంసం కావడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మరమ్మతులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దండు మైసమ్మ గుడి వద్ద కల్వర్టు కు ఇరువైపుల భూమి ఆక్రమణకు గురికావడంతో తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న, పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య పిఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి గిరి బాబు,మర్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



**హాలియా ఆగస్టు 19(జనంసాక్షి):** సమాజంలో ఉపాధ్యాయ పాత్ర ఎనలేనిదని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు హాలియాలో అనుముల మండల విద్యాశాఖ తరపున బోధనోపకరణాల టిఎల్ఎం మేలా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బోధనోపకణముల ద్వారా విద్యాబోధన విద్యార్థులకు చాలా సులభంగా అర్థం కావటానికి , ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉంటుందని తెలిపినారు . ఈ మేళా కార్యక్రమం ఉపాధ్యాయుల్లో ఉన్న నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీస్తుందని ,బోధన నైపుణ్యం మెరుగుపడుతుందని ఇది ఉపాధ్యాయులకు , విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలియజేసినారు. అనుముల మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహింపబడినది. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మండలములోని 29 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల తరపున 82 మంది ఉపాధ్యాయులు పాల్గొని 245 బోధన ఉపకరణాలు తయారు చేసినారని, వాటిలో నుండి పది మంచి ఉపకరణాలను గుర్తించి జిల్లా విద్యాశాఖ నిర్వహించే టి ఎల్ ఎం మేళాకు పంపించడం జరిగిందని తెలిపినారు . ఈ కార్యక్రమం నిర్వహణలో తోడ్పాటు అందించిన చల్మా రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రకాష్ , యాచారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాగిరెడ్డి , ఉపాధ్యాయ సంఘం నాయకులు పెరుమాళ్ళ వెంకటేశం, మంచి కట్టి మధు, కట్ట మధు, చిన్న వెంకటరెడ్డి, రాజశేఖర్ ,సయ్యద్బియా ,రవీందర్ ,ప్రభాకర్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి ,పెనుగొండ సుబ్బారావులకు మండల విద్యాశాఖ అధికారి ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమం నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతిఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున ధన్యవాదాలు తెలిపినారు.

# రైతులకు శ్రమ లేకుండా చేసేందుకే అధునాతన ప్యాడీ క్లీనర్స్

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రైతులకు శ్రమ లేకుండా చెత్త చెదారం, తాలు తీసివేసి ధాన్యం పరిశుభ్రం చేసేలా అధునాతన ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లను ఐకేపీ కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు.మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతులు, అధికారుల సమక్షంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్ల పనితీరును డెమో ద్వారా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అధునాతన ప్యాడి క్లీనర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగా సూర్యాపేట జిల్లాలో 116 ఐకెపి సెంటర్లకు ప్రస్తుతం 300 ప్యాడి క్లీనర్స్ పాతవి ఉన్నాయని, వాటికి తోడుగా అధునాతన 60 ప్యాడి క్లీనర్స్ ను తెస్తున్నట్లు తెలిపారు.పాత ప్యాడీ క్లీనర్లను కూడా అధునాతనంగా మార్చే అవకాశం ఉందని,ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని తాలు తేమ లేకుండా తీసుకొచ్చిన ఈ మిషన్ల ద్వారా శుభ్రం చేసి రైతుకు మంచి ధర అందించడం జరుగుతుందన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతు ప్రయోజనాల కోసం అందజేస్తున్న ప్యాడి క్లీనర్స్ ఏర్పాటులో మార్కెట్ కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ సంతోష్, మార్కెట్ సెక్రటరీ ఫసియొద్దిన్, యుడిసి ఖాసిం, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు బోనాల రవీందర్, కక్కిరెని చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు ఆర్తి కేశవులు, పచ్చిపాల వెంకన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



**బూర్గంపహాడ్ ఆగస్టు 19 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. మంగళవారం బూర్గంప హాడ్ మండలం మోరంపల్లి బంజర ప్రాథమి క ఆరోగ్య కేంద్రం ఎదుట సిఐటియు ఆధ్వ ర్యంలో ఆశావర్కర్ల సమస్యలపై ధర్నా నిర్వహించారు. అనంతరం పీహెచ్సీ వైద్యాధికారిణి డా.లక్ష్మీ సాహితికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండవుల రామనాథం మాట్లాడుతూ ఈనెల 25న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఆశాలకు ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు 2023 సెప్టెంబర్లో 15 రోజులు సమ్మె చేసిన అనంతరం గత ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వాన్ని పిలిచి ఆశాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అమలు చేయక పోగా వారి ఆశల పై నీళ్లు చల్లారని ఆయనన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా.. వారికి సంబంధంలేని బాధ్యత లేని పనులను చేయిస్తున్నారని ఆయనన్నారు. ఆశాలకు నెలకు 18 వేల పారి తోషికం ఇవ్వాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని, లేనిప క్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్తో భారీ ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తారన్నారు. జులై నెల పెండింగ్ వేతనం, ఆగస్టు నెల వేతనం కూడా ఆగస్టు నెలాఖరిలో ఇవ్వాలని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ బుచ్చమ్మ, తారాదేవి, సుగుణ, తోకల రత్నకుమారి, బాయమ్మ, భారతి, నాగమణి, వెంకటరమణ, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లు



**చంద్రుగొండ,ఆగస్టు 19(జనంసాక్షి):** చంద్రుగొండ మండలం బెండలపాడులో ఈ నెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు హాజరుగానున్న సందర్భంగా గ్రామంలో విస్తృతంగా ఏర్పాట్లను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణతో పాటు జిల్లా అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు జిల్లా హౌసింగ్ సీఈ చైతన్య కుమార్ తదితరులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి హెలిపాడ్ సభ స్థల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపిసిసీ సభ్యులు నాగ సీతారాములు, భోజ్య నాయక్, ఫజల్ భక్ష్,బొర్రా సురేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్,ఓ,సి. పేద ప్రజలకు వరం

- మర్రిగూడ మాజీ జెడ్పీటిసి పాశం సురేందర్ రెడ్డి



**మర్రిగూడ, ఆగస్టు 19(జనంసాక్షి):** మర్రిగూడ మండలం ఖుదబక్షపల్లి గ్రామ పరిధిలో ఉన్న సాయిబండ తాండకు చెందిన ఆంబోతు బల్వం ఇంతకాలంగా అనారోగ్య తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం చేరినాడు. అసలే నిరుపేద కుటుంబం వైద్యానికి డబ్బులు లేక బాధపడుతూ ఉండడంతో మర్రిగూడ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్వం 3,50,000 ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంజూరు అయినా ఎల్, ఓ.సి.ని మర్రిగూడ మాజీజడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి బాధితునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పందుల పాండు గౌడ్, ఆంబోతు హనుమంత్ ఉన్నారు.

# సిఐటియు జిల్లా కోశాధికారిగా సురేష్ నియామకం



**కోదాడ, ఆగస్టు 19 (జనంసాక్షి):** సిఐటియు సూర్యాపేట జిల్లా కోశాధికారిగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గుండు సురేష్ ను నియమించినట్లు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా గుండు సురేష్ మాట్లాడుతూ... జిల్లా కోశాధికారిగా అవకాశం ఇచ్చినందుకు సిఐటియు సంఘం నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటాలు చేయడం జరుగుతుందని, పంచాయితీ సిబ్బందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి ,11వ పిఆర్సి లో నిర్ణయించిన కనీస బేసిక్ రూ. 19,000/ లను వేతనంగా చెల్లించాలి. జీ.ఓ.నెం. 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరీల వారిగా వేతనాలు రూ 15,600/-లు నిర్ణయించాలి. జీ.ఓ.నెం. 51ని సవరించాలి. మల్టీ పర్సన్ వర్కర్ విధానాన్ని రద్దుచేయాలి .పి.ఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధ భీమా, గ్రాట్యుటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ఆదివారాలు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలనుఅమలు చేయాలి..ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే రూ. 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలు రద్దు చేయాలని కోరారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్ 189 దినోత్సవ వేడుకలు



**హాలియా ఆగస్టు 19 (జనంసాక్షి):** అనుముల ఉమ్మడి మండల ఫోటో,వీడియో , గ్రాఫర్స్ 189 దినోత్సవ వేడుకలు హాలియాలో ఘనంగా నిర్వహించారు హాలియా పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం గౌరవ అధ్యక్షులు చువా వెంకట్ రెడ్డి నడ్డి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు పాల్గొన్నారు.



దమ్మపేట మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మిత్రులు ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఎస్బిహెచ్ మేనేజర్ సైదులు ముఖ్య అతిథులుగా

# సీఎం గారు 21న జరిగే సభతో మీరు ఏం చెప్పదలుచుకున్నారు



చంద్రుగొండ, ఆగస్టు 19( జనం సాక్షి): ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ద్వారా ప్రజలకు ఏం చెప్పబోతున్నారని సీతారామ ప్రాజెక్టు ద్వారా చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి తదితర మండలాలకు నీరు అందించటం లేదనే విషయాన్ని తెలియజేయాలనుకున్నారా. గ్రామాలలో రోడ్ల నిర్మాణం సరిగా లేక ఇబ్బందులతో అసంతృప్తిగా ఉన్న ప్రజలకు ఏం సమాధానం చెప్పదలుచుకున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్ విమర్శించారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకపక్క రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. సభా ఏర్పాటుకు ఖర్చుపెట్టే కోట్ల రూపాయలను రోడ్ల నిర్మాణానికి ఖర్చు పెడితే ప్రజలకు ఉపయోగపడుతుందని అనవసరపు సభల ద్వారా ప్రజలకు ఏం చెప్పదలచుకున్నారని ప్రశ్నించారు. పాల్గొన్నారు.

## చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను తనిఖీ

- వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయ చంద్ర
- మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస



**చింతకాని , ఆగష్టు19(జనంసాక్షి):** చింతకాని మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస ఆధ్వర్యంలో మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయ చంద్ర చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేసారు గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు మరియు పీవోష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.విజయ చంద్ర మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని, యూరియా దొరకదని అపోహలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకోరాదని, దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని ,అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని ,సరిపడా యూరియా వస్తుందని, నానో యూరియా ఉపయోగాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## కారేపల్లి పీహెచ్‌సీ ఎదుట ఆశాల ధర్నా

- కనీస వేతనం ఉద్యోగ భద్రతకే డిమాండ్



**కారేపల్లి, అగస్టు19 (జనంసాక్షి) :** ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కారేపల్లి పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్ పారితోషికాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఆశా వర్కర్స్‌య యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధలు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆశ వర్కర్స్‌కు వేతనాలు పెంచుతామని ప్రకటనలు చేయటం తప్ప అమలకు నోచటం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మెలో పాల్గని ఆశా వర్కర్స్ డిమాండ్లు న్యాయమైనవని, అధికారంలోకి వస్తే సమ్మె కాలంలో డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రకటించి రెండేండ్లు అవుతున్న ఆశాల డిమాండ్లు అమలు చేయకపోగా అడగడానికి వెళ్తున్న ఆశాలపై నిర్బంధాలు పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాలపై పని భారం తగ్గించడం, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించటం, ఉద్యోగ భద్రతపై హామీ ఇవ్వాలని లేకుంటే భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్‌యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగా కళ్యాణి, సరస్వతి, కుమారి,ఈసాల ఈశ్వరి, పద్మ, బుజ్జమ్మ, పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు పంపిణీ చేసిన ఫోటోగ్రాఫర్స్

- కారేపల్లి ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే



**కారేపల్లి, అగస్టు19(జనంసాక్షి) :** ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవంను కారేపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కారేపల్లి మండల పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. కారేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తోటి ఫోటోగ్రాఫర్ చింత రాధాకృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండగా అయన వైద్యఖర్చులకు ఆర్ధిక సాయం చేసారు. ఫోటోగ్రాఫిక్ ప్రక్రియను అభివృద్దికి పాటుపడిని లూయిస్ దాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య మాట్లాడుతూ పోటోగ్రాఫర్స్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చినా తామున్నామని భరోసా కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అసోసియేషన్ అండతో ముందుకు సాగుతున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వై.సైదిరెడ్డి, బీ.ప్రసాద్, లక్ష్మన్, సిలివేరు ఆదినారాయణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీవోకు సన్మానం



**కారేపల్లి, అగష్టు 19 (జనంసాక్షి) :** ఉత్తమ ఎంపీవోగా అవార్డు అందుకున్న కారేపల్లి ఎంపీవో ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్‌ను కారేపల్లి ప్రభుత్వర్ జూనియర్ కళాశాలలో మంగళవారం సన్మానించారు. కారేపల్లి మండలంలో సమస్యలపై తక్షణమే స్పందించటం,జీపీ కార్యదర్శులతో సమన్వయంతో పనులు చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కారేపల్లి ఎంపీవో, ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో ఉత్తమ అవార్డును కలెక్టర్ చేతుల మీదిగా అందున్నారు. ఎంపీవో సేవలను గుర్తు చేసుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు శేషుప్రసాద్, సుధారాణి, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించాలి

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్



**భువనగిరి,ఆగష్టు19 (జనంసాక్షి):** జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి,ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఎస్వీ కాన్ఫరెన్స్ ఏర్పాటుసమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆదుకోవాలని అన్నారు. సరైన సమయంలో వైద్యం అందక జర్నలిస్టులు మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కల్పించిన హెల్త్ కార్డు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కురుస్తున్న భారీ వర్షాలకు జర్నలిస్టులు వార్త సేకరణలో భాగంగా పలు జాగ్రత్తలు తీసుకొని వార్తా సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్ రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యయత్నం

**కారేపల్లి, అగస్టు19(జనంసాక్షి) :**అప్పుకు డబ్బులు తీసుకున్నోడు తిరిగి చెల్లించక పోవటం, పెద్దమనుషులలో పెట్టిన సరైన న్యాయం జరగలేదని మనస్థాపం తో వ్యక్తి పోలీసు స్టేషన్‌కు వచ్చి పురుగు మందు త్రాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడిన ఘటన మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ ముందు చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి క్రాస్ రోడ్‌కు చెందిన పాలెపు భద్రం అదే గ్రామానికి చెందిన ఉపేందర్ కు రూ.5లక్షలు అప్పు ఇచ్చాడు. వాటిని తిరిగి చెల్లించమని భద్రం కోరుతున్నా ఉపేందర్ పెడచెవిన పెడుతున్నాడు. ఈ విషయమై పెద్దమనుషుల ముందు పెట్టినా భద్రంకు సరైనన్యాయం జరగలేదని మనస్థాపం కు గురైనాడు. ఈ విషయమై మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో భద్రం మోటర్ సైకిల్ ఒక్కడే కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన భద్రం అక్కడ గడ్డి మందుత్రాగాడు. విషయాన్ని చూచిన పోలీసులు అతనిని కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి ప్రధమిక చికిత్స అనంతరం 108 ద్వారా ఖమ్మంఅసుపత్రికి తరలించారు. ఈ విషయమై ఎస్సై బీ.గోపీ మాట్లాడుతూ బాధితుడు స్టేషన్‌లో ఎలాంటి పిర్యాదు ఇవ్వలేదని, భద్రం ఇదే మొదటి రావటమని తెలిపారు.దీనికి సంబంధించి విచారిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాల పనుల పురోగతిపై సమీక్ష




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు డిఆర్డిఏ పిడి వి వి.అప్పారావుతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు,ఈజిఎస్ సిబ్బంది, గ్రామ సెక్రెటరీలతో వైబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, హార్టికల్చర్, సోలార్ రూఫ్ టాప్, స్కూల్ టాయిలెట్స్, శానిటేషన్, గ్రామ పంచాయతీలలో అమలవుతున్న వివిధ రకాల పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాలం అంటు వ్యాధులు ప్రబలకుండా స్పెషల్ డ్రైవ్ కింద శానిటేషన్ చేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన వాటికి జాప్యం చేయకుండా లబ్దిదారులకి ఫైనల్ అమౌంట్ జమ చేయాలని తెలిపారు.ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూళ్లలో, కార్యాలయలలో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.వర్షాకాలం కాబట్టి ఖాళీ స్థలాలలో హరితహారంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.స్కూళ్లలో టాయిలెట్స్ రిపేర్లు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, పంచాయతీ, డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరెగూడెం వాసికి ఓయు డాక్టరేట్

- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**గుర్రంపోడు ఆగష్టు 19 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన పులకరం విష్ణు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాడు.అంజయ్య – అంజమ్మ దంపతుల కుమారుడైన విష్ణుకి ప్రొఫెసర్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో జియోలాజికల్, జియోఫిజికల్ అండ్ జియోకెమికల్ స్టడీస్ ఎవాల్యుయేట్ గ్రౌండ్ వాటర్ ప్రాస్పెక్ట్ ఇన్ అండ్ అరౌండ్ అవుటర్ రింగ్ రోడ్,గ్రేటర్ హైదరాబాద్,తెలంగాణ స్టేట్, ఇండియా అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డికరేట్ అవార్డును ప్రకటించింది.ఆయన విద్యాభ్యాసం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్,డిగ్రీ పూర్తిచేసి ఎమ్మెస్సీ మరియు పిహెచ్డి జియాలజి డిపార్ట్మెంట్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసారు.భూగర్భశాస్త్రం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఆసక్తి ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకునేలా చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా స్వతహాగా 'జియో జల్ జీవన్' అనే సంస్థను అతను స్థాపించాడు.ఈ సంస్థ ద్వారా వాటర్ షెడ్ లక్షణాలు, నీటి నిర్వాహణ ప్రణాళికలు, భూగర్భజల స్థాయిలను పెంచడానికి ఆదర్శవంతమైన రీచార్జ్ ప్రణాళికలు బావులు లేదా బోరు బావులు తవ్వడానికి అనువైన ప్రదేశాలను సూచించడం అనేది ఈ సంస్థ ద్వారా చేస్తున్నట్లు ఆయన అన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన విష్ణును ప్రొఫెసర్లు,మిత్రులు,గ్రామస్తులు అభినందించారు.

# దేశ భవిష్యత్తు యువత చేతిలో తీసుకోవాలి

- టిఆర్‌జెవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్



**హాలియా: ఆగస్టు 19(జనంసాక్షి):** యువత దేశానికి వెన్నెముక అని, భవిష్యత్తు వారిది కావాలని టిఆర్‌జివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో టిఆర్జివిఎస్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు లిప్రభుత్వ చదువులు -ప్రవేట్ చదువుపైలి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ, విద్య, ఉపాధి, రాజకీయాల్లో ముందంజ వేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.“దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. వారు సృజనాత్మక ఆలోచనలు, కష్టపడి పనిచేసే తత్వం కలిగినవారు. కాబట్టి దేశ నిర్మాణంలో వారు పాలు పంచుకోవడం అత్యవసరం” అని అన్నారు. ఆయన యువతకు పిలుపునిస్తూ, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి, చదువులో మరియు కెరీర్‌లో శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామీణ స్థాయిలోనూ, పట్టణ స్థాయిలోనూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. విద్యార్థులు క్రమం తప్పకుండా రోజు కాలేజీలకు హాజరై, ఇప్పటినుంచే ప్లాన్ ప్రకారం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతులై హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క పేరును నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్జివిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జటావత్ చంద్రుడు నాయక్, టిఆర్‌జివిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్లు చేసినవారికి రివ్యూ పరీక్షలు



**మర్రిగూడ, ఆగస్టు19 (జనంసాక్షి):** మర్రిగూడ మండ లంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లబ్ధిదారులకు మరోసారి కంటి పరీక్షలు నిర్వహించారు.జూలై 13న జరిగిన ఈ శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు చేయగా, వారిలో 220 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిలో 171 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయి. ఆపరేషన్ అనంతరం ఈరోజు రివ్యూ పరీక్షలు నిర్వహించి, రోగుల కంటిచూ పు పనితీరును డాక్టర్లు పరిశీలించారు. తగిన సూచన లు, సలహాలు అందించారు.ఆపరేషన్ అవసరం లేకుం డా దూరపు చూపు, దగ్గర చూపు సమస్యలతో బాధపడు తున్న వారిని ఎంపిక చేసి, వారికి ఉచితంగా కళ్ళజోడు అందించారు. మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన 245 మందికి కళ్ళజోడును స్థానిక నాయ కులు పంపిణీ చేశారు.కళ్ళజోడు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. “రాజ్‌గోపాల్ రెడ్డి దయవల్ల ఇప్పుడు స్పష్టంగా పేపర్ చదవగలుగుతున్నాం. ఆయన్ని భగవంతుడు నాలుగుకాలాల పాటు ఆరోగ్యంగా చల్లగా బతకనివ్వాలి” అని వారు అభిప్రాయపడ్డారు.

### రాజగోపాల్ రెడ్డి పెంచి పోషిస్తున్న కుక్కలారా

# ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు

- ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా ప్రజలే మీకు బుద్ధి చెప్తారు
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం

**మునుగోడు ఆగస్టు18 (జనంసాక్షి):** మునుగోడు మండల కేంద్రం స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం మాట్లాడుతూ నిన్న మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పై ఘాటైన అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరిచేలా చేసినందుకు కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు.మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చేసింది గత ప్రభుత్వమేనని,కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి 18 వేల కోట్లకు అమ్ముడుపోయి బిజెపి పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకులందరని నట్టేట ముంచిన ఘనత మీ రాజగోపాల్ రెడ్డిది. రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచి సుమారు 550 కోట్ల రూపాయల నిధులతో మునుగోడు నియోజకవర్గ మండలాలను ,గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత మా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిది.ఎక్కడ ప్రారంభోత్సవం జరిగిన, పార్టీ కార్యక్రమాలు జరిగిన, రివ్యూ మీటింగ్ జరిగిన మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కాకుండా తన స్వలాభం కోసం మంత్రి పదవిని ఎత్తిచూపుతూ తమ పార్టీ నాయకులనే విమర్శించే వ్యక్తి మీ రాజన్న,ఖబర్దార్ రాజగోపాల్ రెడ్డి మోచియి నీళ్లు తాగే కుక్కల్లారా మరొకసారి ప్రభాకర్ రెడ్డి పై అంచితే వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని, రానున్న స్థానిక ఎన్నికలలో మా సత్తా ఏమిటో నిరూపించుకొని ప్రజల్లో నిలబడతామని ముక్తకంఠంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలపై మీడియా ద్వారా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మరగోని అంజయ్య గౌడ్, పోలగొని సైదులు,ఈద శరత్ బాబు,మేకల ప్రేరుకొండ శ్రీను, మాదనబోయిన పరమేష్, ఎల్లంకి యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు వారాంతపు సంత (త్రైబజార్) స్థలం మార్పు

- మున్సిపల్ కమిషనర్ మల్లేశం



**చండూరు ఆగష్టు, 19 (జనంసాక్షి) :** చండూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్న వారాంతపు సంత (త్రైబజార్) స్థలాన్ని తాత్కాలికంగా మార్పు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో మెయిన్ రోడ్డు విస్తరణ పని జరుగుతున్నందున మెయిన్ రోడ్డు వెంట వెళ్ళే వాహనాలకు మరియు రోడ్డు పని చేయుటకు ఇబ్బందిగా ఉన్న కారణంగా ఈ స్థల మార్పిడి చేసినట్లు ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. కావున వారాంతపు సంత (త్రై బజార్) నందు వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారస్తులు వచ్చే శుక్రవారం నుండి నల్గొండ రోడ్డులోని బస్ స్టాండ్ దగ్గర వారాంతపు సంత (త్రై బజార్)ను నిర్వహించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

### ఎత్తైన గణేష్ విగ్రహాలను

# తీసుకువెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**ఎత్తైన గణేష్ విగ్రహం పెడుతున్నామన్న ఉత్సాహం విషాదం కావద్దని, అశ్రద్ధగా ఉండొద్దని జిల్లా ఎస్పీ కె.నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు.ఎత్తైన గణేష్ విగ్రహాలను వాహనాలలో తరలించే సమయంలో కరెంటు తీగలు గమనిస్తూ వెళ్లాలని తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎత్తైన గణేష్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంటు తీగలు తగిలి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎవరూ కూడా ప్రమాదాల బారిన పడవద్దని, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎత్తైన విగ్రహాలు తరలించే విషయాన్ని స్థానిక పోలీసులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేయాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సంయమనంతో ఉండాలని, గొడవలు పెట్టుకోవద్దని సూచించారు.

## డాక్టర్ తేజకుమార్ రెడ్డిని సన్మానించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



**మాడ్గులపల్లి ఆగస్టు 19 (జనంసాక్షి):** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలం గంధ్రవానిగూడెం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు కొణతం సత్యనారాయణ రెడ్డి కుమారుడు ఇటీవల అనురాగ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇంచార్జీ నల్లమోతు భాస్కర్ రావు సోమవారం గంధ్రవాణిగూడెం గ్రామానికి చేరుకొని కొణతం తేజకుమార్ రెడ్డి ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, గంధ్రవానిగూడెం మాజీ ఉపసర్పంచ్ కర్ర శ్రీనివాసరెడ్డి, కుక్కడం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, భారత రాష్ట్ర సమితి నాయకులు నగరికంటి రాబర్ట్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, కొణతం సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మాడ్గులపల్లి ఆగస్టు 19 (జనంసాక్షి):** మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో మంగళవారం నిర్వహించిన మాజీ ఎంపీటీసీ పుట్ట పద్మ- కృష్ణయ్య మనవరాలి 21 వ రోజు వేడుక కు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే , భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ ఇంచార్జీ నల్లమోతు భాస్కర్ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రుల కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, కుక్కడం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి, భారత రాష్ట్ర సమితి నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి, నకరికంటి రాబర్ట్, బొబ్బిలి శ్రీను,నంద్యాల వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పుట్ట పద్మ- కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

- ఆర్డీవో వేణు మాధవ రావు

**తుంగతుర్తి, ఆగస్టు 19,(జనంసాక్షి):** రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసు లు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధ రావు అన్నారు. మండల కేంద్రంలోని పిఏసిఎస్ పాటు పలు ఎరువుల దుకాణాలను తహసిల్దార్ దయానందం తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్లు, గోదాంలు, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్త నాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచిం చారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్ప నిసరిగా ప్రదర్శించాలని, యూరియా, ఇతర మందులు, విత్త నాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు.

# సెప్టెంబర్ 13న జాతీయలోక్ అదాలత్

- ఏర్పాట్లు చేసి, సమన్వయం చేసుకోవాలి
- సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత



**రామన్నపేట, ఆగష్టు 19 (జనంసాక్షి):** రామన్నపేట కోర్టు ప్రాంగణంలో మంగళవారం జాతీయ లోక్ అదాలత్ పై సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి సబిత రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేయడానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగూడూర్ ఎస్ఐలు నాగరాజు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.